# నమస్తే తెలంగాణ
DISTRICT SUPPLEMENT

# హైదరాబాద్

శనివారం 4 నవంబర్ 2023
SATURDAY, NOVEMBER 4, 2023
HYDERABAD
పేజీలు PAGES : 16




తెలంగాణ భవన్‌లో మంత్రి కేటీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన హిమాయత్‌నగర్ బీజేపీ కార్పొరేటర్ మహాలక్ష్మి, ఖైరతాబాద్ బీజేపీ సీనియర్ నాయకులు గోవర్ధన్, చిత్రంలో ఎమ్మెల్యే దానం, మేయర్ గద్వాల్ విజయలక్ష్మి, బీఆర్ఎస్ నేత దాసోజు శ్రవణ్



## నగర నవనిర్మాణంలో మంత్రి కేటీఆర్ కీలక పాత్ర



- ఎస్ఎన్‌డీతో అద్భుతమైన ఫలితాలు
- 70 శాతం మేర తగ్గిన వరద ముప్పు
- హైదరాబాద్ ఖ్యాతిని పెంచుతున్న పెట్టుబడుల వెల్లువ
- మెరుగైన మౌలిక వసతులు.. శాంతిభద్రతలు
- పేదోడి సొంతింటి కల సాకారం చేసిన ఘనత బీఆర్ఎస్ సర్కారుదే
- నగరంలో మరో లక్ష ఇండ్ల నిర్మాణం

‘మీట్ ద ప్రెస్‌లో’ మంత్రి తలసాని శ్రీనివాస్‌యాదవ్

3

రాంగోపాల్ పేట్ డివిజన్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్‌కు హారతి పడుతున్న స్థానికులు

# అప్పుడెట్లుండె.. ఇప్పుడెట్లైంది

## హైదరాబాద్‌లో ఊహించని అభివృద్ధి

**‘తెలంగాణ** ఏర్పాటైన తర్వాత హైదరాబాద్ ఊహించని స్థాయిలో అభివృద్ధి చెందింది. అంతర్జాతీయ పెట్టుబడులు, వరల్డ్ క్లాస్ కంపెనీలతో నగర ఖ్యాతి మరింత పెరిగింది. ఎస్ఆర్‌డీపీతో ఫ్లైఓవర్లు, అండర్ పాస్‌లు అందుబాటులోకి వచ్చాయి. ఎస్ఎన్‌డీతో అద్భుతమైన ఫలితాలు వస్తున్నాయి. ఇప్పటికే నగరంలో 70% మేర వరద ముప్పు తగ్గింది’ అని సనత్‌నగర్ బీఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ అన్నారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో ఆయన ‘మీట్ ద ప్రెస్’లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి తలసాని హైదరాబాద్ అభివృద్ధి, తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు, మహానగరంలో డబుల్ బెడ్రూం ఇండ్ల నిర్మాణంపై మాట్లాడారు. హైదరాబాద్ నవనిర్మాణంలో మంత్రి కేటీఆర్ పాత్ర కీలకమన్నారు. స్ట్రాటజిక్ రోడ్డు డెవలప్‌మెంట్ ప్రాజెక్టు, స్ట్రాటజిక్ నాలా డెవలప్‌మెంట్ ప్రాజెక్టులు ఆయన పనితీరుకు నిదర్శనంగా నిలిచాయన్నారు. మెరుగైన మౌలిక వసతులు, అంతకు మించిన శాంతిభద్రతలు, సామాజిక భద్రతను నిచ్చే సంక్షేమ పథకాలతో పాటు పేదోడి సొంతింటి కలను సాకారం చేసిన ఘనత బీఆర్ఎస్ ప్రభుత్వానికే దక్కిందన్నారు. వచ్చే ఎన్నికల్లో గెలుపు తర్వాత నగరంలో మరో లక్ష ఇండ్ల నిర్మాణం చేపడతామని మంత్రి స్పష్టం చేశారు. **- సిటీబ్యూరో, నవంబర్ 3 (నమస్తే తెలంగాణ)**

## కమలం విలవిల

గ్రేటర్ బీజేపీలో ఎగిసిపడుతున్న అసంతృప్తి జ్వాలలు

గ్రేటర్ నియోజకవర్గాల నుంచి భారీగా బీఆర్ఎస్‌లోకి చేరికలు

తాజాగా గులాబీ కండువా కప్పుకున్న హిమాయత్‌నగర్ బీజేపీ కార్పొరేటర్ మహాలక్ష్మీ రామన్ గౌడ్ దంపతులు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలప్రకాశ్, సీనియర్ నేత గోవర్ధన్

9




మంత్రి కేటీఆర్, ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్, మాజీ ఎమ్మెల్యే విష్ణువర్ధన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బాలప్రకాశ్ తదితరులు



ఓల్డ్‌బోయిన్‌పల్లి డివిజన్‌లో ఎన్నికల ప్రచారంలో భాగంగా మహిళలు తెచ్చిన బతుకమ్మ, బోనాలను ఎత్తుకున్న బీఆర్ఎస్ కూకట్‌పల్లి అభ్యర్థి, ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు, కార్పొరేటర్ నర్సింహాయాదవ్

## అభివృద్ధిని వివరిస్తూ.. ఓటు అభ్యర్థిస్తూ

‘కారు’కే పట్టం కట్టాలంటూ.. బీఆర్ఎస్ అభ్యర్థుల ప్రచారోత్సాహం

అడుగడుగునా అక్కున చేర్చుకుంటున్న జనం

**కారు దూసుకుపోతున్నది.** గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ అభ్యర్థులు తమ నియోజకవర్గాలను చుట్టేస్తున్నారు. జనంతో మమేకమవుతున్నారు. కాలనీలు, బస్తీలు తిరుగుతూ.. అభివృద్ధి, సంక్షేమ పథకాలతో పాటు మ్యానిఫెస్టోలోని అంశాలను వివరిస్తూ.. ఓటు అభ్యర్థిస్తున్నారు. ప్రతిపక్షాల మాయమాటలు నమ్మి మోసపోవద్దని.. ఆలోచించి ఓటు వేయాలని సూచిస్తున్నారు. బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి, సంక్షేమం సాధ్యమంటూ వివరిస్తున్నారు. మరోసారి ‘కారు’కే పట్టం కట్టాలని విజ్ఞప్తి చేస్తున్నారు. మరోవైపు బీఆర్ఎస్ అభ్యర్థులకు అడుగడుగునా ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారు. మంగళహారతులతో స్వాగతం పలుకుతున్నారు. జై తెలంగాణ.. జై కేసీఆర్ నినాదాలతో హోరెత్తిస్తున్నారు.

# 9 స్థానాల్లో ఎంఐఎం పోటీ

II

ఆరు చోట్ల అభ్యర్థుల ప్రకటన

బీఆర్ఎస్‌తోనే శాంతి సామరస్యాలు సాధ్యమని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ స్పష్టీకరణ



# భాగ్యనగరి.. హరితసిరి

పచ్చదనంతో పరిఢవిల్లుతున్న మహానగరం

హెచ్ఎండీఏ పరిధిలో 8 కోట్లకుపైగా మొక్కలు

గ్రేటర్ చుట్టూ 21 అర్బన్ ఫారెస్ట్ పార్కులు

సెంటర్ స్ప్రెడ్..